

# నోహత్యలాత్మహత్యల్



**ఎంత పెద్ద హిమాలయాలివి !**

తోసేస్తున్నామ నిన్ను–చావు, చావు చావు
మరి ఇంత ఎత్తునుంచి తోసేసాను న్ను,
ఇప్పుడు చచ్చూటావ్ ఒకటికి పది ర్లు,
వందకి వెయ్యిసార్లు. మరి అంత ఎత్తు ఇది,
ఎంతెత్తూ ఎంత ఎత్తో !

చచ్చేముందు ప మాపించిందినీకు. వెంత
భయంకరం, ఇంతకే ఇలాబాధపడ్డానే, తడ్ని
కొన్ని లతం వేం కోట్ల ఇంకా ఇంకా అన్ని
సార్లు చంపీ చంపీ చావ:పోయివా పయ
త్నించి చంపి– ప్రయత్నించీ, ప్రయ ్నించీ
చచ్చేదుషకొని తృప్తిపడి. చావలేని ల్చు
కొని చంపి. అంత పీకం కావాలి, కసి
తీరింది.

"తీరిందే తీరిందే
తీరికగా తీరిందే
నా కోరిక, ఇహామేం
మన కేలిక...."
విన్నావా నా పాట !
వినలేవు. వినలేవిక, వినవ్. వినవ్.

జన్మ ఎత్తే వీల్లేకుండా చచ్చేవ్.

జన్మలున్నాయా ! మనకెందుకా విషయం
చచ్చిన నీకు ! బ్రతికిన నాకు !

చూస్తున్నావా ? నేను డ్యాన్స్ ఆడుతూ
వున్నాను నేను కొడుతున్నాను– బసకొడు
న్నాను-డప్పుకొడ్తున్నాను. దొర్లుతున్నాను.
తాగుతున్నాను. తిరుగుతున్నాను గిరగిరా
వక్రంగా, క్రమంగా, పైనుంచి, కిందికి, కిందా
పైనుంచి పై పైకి !

ఆహాహా ! హోయ్ ! హోయ్ !

వుండదా మరి హాయిగా. నీవల్ల ఎన్ని
బాధలు పడ్డాను.... నేను ఓడిపోతున్నాను.

నాన్నా ! నో !, అమ్మ ! నో! అన్న
దమ్ముల్. తమ్ముల్,
అక్కల్, చెల్లెళ్ళు, ప్రజలు, ప్రభుత్వం....
నేనోడిపోతూ వున్నాను. గెలుస్తున్నాను.
గెలుస్తున్నాను, అరే ఇది గెలుపుకాదు,
ఓడానా, గెలిచానా! గెలిచానా, ఓడానా ?
గెలుపనుకొన్నాను, ఓడిపోయాను.
ట్రిక్, ట్రిక్, ట్రిక్, టిక్, టిక్, టిక్

శబ్దం. నిశ్శబ్దం, ఆకారం, నిర్వికారం
నిజాయితీ, అక్రమం, బీదలు, ధనికులు,
మంత్రులు- సామంతులు, చిత్రాలు.
విచిత్రాలు, ట్రిక్, టిక్, ట్రిక్, టిక్
చదువరీ. వో చదువరీ...........

---

సోమరీ, వో సోమరీ, పెదవులు, పదవులు,
సుఖాలు, నిషిప్తాలు, లంకెల బిందెలు
బిందెల లంకెలు...........

వోడిపోయాను, వోడిపోయాను
కాదు కాదు గెలిచాను, గెలిచాను.
కార్లు, మేడలు, ప్రజలు, సామాన్యులు.

మంత్రాలు. తంత్రాలు, కోరికలు,
ఆశయాలు, ఆదర్శాలు. అధర్మాలు
ధర్మాలు, రక్తం. రంగునీళ్ళు....
తెలిసాయ్, తెలియలేదు.
తెలియకుండా పోయాయ్, తెలిసేపోయాయ్.
తెలిసే వున్నాయ్, వున్నాయా, పోయాయా!
ఫ్యూజన్ కన్‌ఫ్యూజన్, ఏంబిగ్యుటీ
సమజ్, అయా నహీ, నహీ అయా,
ఇన్సల్ట్, సిన్సియారిటీ, చిత్తశుద్ధి

---

**త్రిపురనేని రాంగోపాల్**

ఆరోగ్యం, అనారోగ్యం.

ట్రిక్. ట్రిక్. ట్రిక్

టిక్, టిక్, టిక్

టక. టక, టక

ఇదంతా నీవల్ల కదూ !

అందుకే చంపేశాను ! మళ్ళీ లేవకుండా

మళ్ళెప్పుడూ లేవకుండా

పాపాల్లేవు, శాపాల్లేవు

హత్యల్లేవు, రక్తం లేదు, రంగులేదు, రుచి లేదు, ప్రాణం లేదు, గాలి లేదు, చంద్రుడు లేడు, సూర్యుడు లేడు, నీరు లేదు అన్నం లేదు, ఆకల్లేదు, శోకాల్లేవు, పాశాల్లేవు, యమపాశాల్లేవు

వున్నవల్లా లేక, లేనివల్లా వున్నాయ్ మా.

టిక్, ట్రిక్, టిక్, టిక్, ట్రిక్

తెలిసిపోయింది, నాకు తెల్సిపోయింది

నేనే పాడుతున్నాను. నేనే ఆడుతున్నాను

నేను ఆడుతూ పాడుతున్నాను,

"వున్నవల్లా లేవు, లేనివల్లా వున్నాయ్

లేకలేక వున్నాయ్, వుండి లేకలేవు"

ఇదిగోరా - నేను దొర్లుతున్నాను, ఎగురుతున్నాను, పాడుతున్నాను, శుభ్రంగా, అశుభ్రంగా, వంకర టింకరగా, గంటలా, జేగంటలా, నేను నవ్వుతున్నాను, పాడుతున్నాను, ఆడుతున్నాను.

ట్రిక్ ! ట్రిక్ ! ట్రిక్ !

టిక్ ! టిక్ ! టక్ !

## అంతరాత్మ

వీడు—మా పాపపంకిల

హృదయ వీధికి

ఆత్మావలోకపు వెల్లలు

వేతామని ప్రయత్నించే

విసుగు చెందని విక్రమార్కుడు

లింగబాబు




బుద్ధుడు, క్రీష్ణమూర్తి, మార్క్స్...
అరెరెరెరే!..........

గాంధీ. నెహ్రూ .... రోరోరోరో.

మూర్ఖుడు, మేధావి, పిచ్చివాడు,
సామాన్యుడు,...........

అయ్యాయకుడు ! ఏడువు ! ఏడువు!
ఏడుపేడువ్ !

అదేమిటి దేమిటేమిటి ఏమిటి అదేమిటి

ఎందుకెందుకు ఎందుకు ఎందుకు నువ్వు

నవ్వుతున్నావ్ ఎందుకు ?

కన్‌ఫ్యూజన్, సమజ్‌యే నహీ, హై,
సబ్ కుచ్

ఇదేమిటి ? ఏమిటి ? ఏందుకు ? ఎలా
"ఫూల్"

"ఇదేమిటి మాట్లాడుతున్నావ్ ? ఇదెలా పోట్లాడుతున్నావ్ ?"

ఆగు —

ఇదిగో కత్తి, అదిగో ఖడ్గం, ఆక్టోపస్, విషపు నాగు, ఆఫ్రికా విషపు పురుగులు, తుపాకులు, ఫిరంగులు, బాంబులు, ఆటంబాంబులు, ఇంకా ఇంకా, ఇవిగో, ఇవిగో రచనలు, సినిమాల్, మారణహోమపు మందు సామగ్రంతా ఇదిగో.

నా చేతిలో —

ఇదిగో, ఇప్పుడు చావ్, చావ్, చావ్,
క్యార్ ! క్యార్ !
"నువ్వే ! నువ్వే ! గుర్తు పట్టా, పట్టా"
"నేనే, నేనే, పొరపడ్డావ్, పట్టావ్"
సైతానువి, సైతానువి, రాక్షసివి,
యూ బ్లడీ డెవిల్
నీ వొరుపేయ్ ! హై ! తూ సన్నాటాకీ
సైతాన్ ....

"ఐకిల్ ! అందుకే ఐకిల్ !"
"వో కిల్ ! యూ కాంట్ !"
"క్యోం క్యోం ఎందుకెందుకు
వై వై క్యోం ??"
"నేనే అన్నీ ! దేవతని, దెయ్యాన్ని,
మూర్ఖుడ్ని, మేధావిని"
"అబద్ధం ! అబద్ధం! అబద్ధం ! మరి
నా కెందుకిలా కనిపిస్తావ్ !
"వినిపిస్తావ్ ! హింసిస్తావ్, చావలేదు,
చంపలేదు, సిగ్గులేదు, బుద్ధి లేదు"
"అన్నీ వున్నాయ్, లేనిదల్లా నీకే"
"అవునా ! కాదా ? నా కెందుకూ ?
ఎలా ? కైసా ?"
"నన్ను నమ్మి, నా ద్వారానే నన్ను
పలికించి, పరికించి పరికించి పలికించి"
"ఏయ్ ఇందుకే నువ్వంటే కోపం,
అందవ్, దొరకవ్, చెప్పినా చెప్పవ్"
కన్‌ఫ్యూజన్, ఏంబిగ్యుటీ
సందిగ్ధం, దగ్ధం
అందుకే ఇదంటే కోపం, చంపేంత కోపం
నో, నో, నో. చంపన్
నోకమ్, నో గో
నో – వియ్ కమ్, వియ్ గో,
అరెరె అదేమిటంతదూరం !
నో మేధావి ! నో మహర్షి !
నో సామాన్యా ! అదేమిటీ !
అదేమిటీ. ఇలారండి, ఇలారండి
మనమంతా ! మనమంతా !
ట్రిక్ ! ట్రిక్ ! ట్రిక్ !
టిక్ ! టిక్ ! టిక్ !
టక ! టక ! టక ?